
బోరబండ బస్టాప్‌లో కార్పొరేటర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్‌తో కలిసి రావణబ్రహ్మ ప్రతిమకు నిప్పంటిస్తున్న విజయశాంతి


బీజేఆర్ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో దుర్గామాత పూజల్లో పాల్గొన్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్


ఎస్పీఆర్ హిల్స్ క్రీడా ప్రాంగణంల్లో దశకంఠుడి విగ్రహం వద్ద రహ్మత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి


శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన రావణ దహనంలో పాల్గొన్న రాజ్యసభసభ్యుడు అనిల్ కుమార్‌యాదవ్, ఆలయ చైర్మన్ అర్జున్‌యాదవ్ తదితరులు


కార్మిక నగర్ నిమ్స్ మే గ్రౌండ్స్ వద్ద రావణుడి ప్రతిమను దహనం చేస్తున్న నవీన్ యాదవ్

ఘనంగా విజయదశమి


సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమకు దసరా శుభాకాంక్షలు చెబుతున్న దేవులపల్లి రవికిరణ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు


రహ్మత్‌నగర్ సంతోష్‌గిరిలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆర్యవైశ్యులు


దేవతామూర్తుల అలంకరణలో చిన్నారులు


బోరబండ బస్టాప్‌లోని ఆలయ ప్రాంగణంలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న ప్రముఖ సినీనటి, ఎమ్మెల్సీ విజయశాంతి

● పలుచోట్ల రావణ దహనం

బోరబండ/అమీర్‌పేట/ఎర్రగడ్డ/బేగంపేట/బంజారాహిల్స్/ఖైరతాబాద్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): విజయదశమి వేడుకలను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పలుచోట్ల రావణ దహనం చేశారు. బోరబండ బస్టాప్ వద్ద కార్పొరేటర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావణాసుర దహన కార్యక్రమంలో ప్రముఖ సినీనటి, ఎమ్మెల్సీ విజయశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ ప్రాంగణంలోని జమ్మిచెట్టుకు ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవరాత్రి దీక్షలో ఉన్న తాను తెలంగాణ, ఇక్కడి ప్రజలు బాగుండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. శివుడిచ్చిన వరాన్ని దుర్వోగం చేసినందునే రాముడు అతడిని సంహరించాడని అంటూ ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుంటే దుర్గతి తప్పదని పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అహం, పొగరుతో ప్రజల గురించి ఆలోచించని రావణులు రాజకీయాల్లో పెరిగిపోతున్నారని ఆమె విమర్శించారు. ఎక్కడున్నా రావణులను తొక్కిపారేయాలని ఆమె పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంజర్ల విజయలక్ష్మి యాదవ్, కాసుల మహేష్‌గౌడ్, చీకోటి కవిత, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఎస్పీఆర్‌హిల్స్ క్రీడా ప్రాంగణంలో కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో దశకంఠుడి దహన కార్యక్రమం ఘనంగా జరిగింది. చింతల బస్తీ రాంలీల మైదానంలో జరిగిన వేడుకల్లో రకరకాల బాణా సంచా కాల్చారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎంఎస్. ప్రభాకర్‌రావు హాజరయ్యారు.

సందడిగా ఆర్యవైశ్యుల సమ్మేళనం

రహ్మత్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం సందడిగా జరిగింది. సంతోష్‌గిరిలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో వైశ్య ప్రముఖులను సన్మానించారు. ఆలయంలో తొమ్మిది రోజులపాటు నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నిజామాబాద్ శ్రీనివాస్ గుప్తా తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌గుప్తా, కోశాధికారి రాజేష్‌గుప్తా, ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాస్‌గుప్తా, కమిటీ సభ్యులు తాటికొండ కృష్ణమూర్తిగుప్తా, మల్లేష్‌గుప్తా, ప్రభుగుప్తా, నాగరాజుగుప్తా పాల్గొన్నారు.

నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నవయువ నిర్మాణ్ సంస్థ వ్యవస్థాపకుడు వి.నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కార్మిక నగర్ నిమ్స్ మే గ్రౌండ్స్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వేలసంఖ్యలో జనం హాజరయ్యారు.

శ్రీనగర్‌కాలనీలో..

శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వరభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన రావణదహనానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయంలో దసరాకు ప్రాముఖ్యం ఉందని వారు పేర్కొన్నారు. ఇందిరానగర్‌లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ విజయారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మోహన్‌యాదవ్ పాల్గొన్నారు.


కృష్ణానగర్ కనకదుర్గ ఆలయంలో జమ్మిచెట్టుకు పూజలు పాల్గొన్న భక్తులు


మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌కు శుభాకాంక్షలు చెబుతున్న నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్, నాయకులు శశికుమార్, నాగేష్


ఎర్రగడ్డ మహాలక్ష్మి కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ ప్రాంతంలోని నల్లపోచమ్మ ఆలయంలో అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు గంటా మల్లేష్ తదితరులు


ఇందిరానగర్‌లో జరిగిన రావణ దహనంలో కార్పొరేటర్, విజయారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మోహన్‌యాదవ్


నటరాజ్ నగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం వద్ద నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమాన్ని సంఘ సేవకులు కళ్లెం శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, జనార్దన్, చంద్రకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు


సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్


సనత్‌నగర్‌లో రావణ దహనం


ప్రత్యేక అలంకరణలో బ్రాహ్మణవాడిలోని నల్లపోచమ్మ అమ్మవారు


సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమను కలిసిన కాంగ్రెస్ నేతలు కూన గౌరీశంకర్‌గౌడ్, హనీఫ్‌ఖాన్ తదితరులు


బంజారాహిల్స్ రోడ్డునెంబర్.12 ఎన్‌బీటీనగర్‌లో శమీ వృక్షానికి పూజ చేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దంపతులు


ఖైరతాబాద్ హనుమాన్ వ్యాయామశాల వద్ద రావణ దహనం


దసరా పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ కృష్ణ యాదవ్, తదితరులు

పేదల కడుపు నింపుతున్న ఇందిరమ్మ క్యాంటీన్‌లు

● రూ.5 కే భోజనం.. టిఫిన్ ● ప్యూరిఫైడ్ తాగునీరు ● ఉదయం 7 నుంచి 9:30 గంటల వరకు అల్పాహారం.. మధ్యాహ్నం 12 నుంచి 2.30 గంటల వరకు భోజనం

అన్నదానం రోజు తక్కువ



ఇందిరమ్మ క్యాంటీన్ సమీప ప్రాంతంలో అన్నదానం జరిగిన రోజు క్యాంటీన్‌లో భోజనం తక్కువగా అమ్ముడుపోతుంది. మిగతా రోజుల్లో టిఫిన్, భోజనం ఎక్కువగానే అమ్ముడు పోతున్నాయి. పారిశుద్ధ్య కార్మికులు క్యాంటీన్ చుట్టూ రోజూ శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. హెచ్‌కేఎం ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు సంతోష పడుతున్నా.

● రాజశేఖర్, హెచ్‌కేఎం ఫౌండేషన్ సిబ్బంది

కడుపునిండా తింటున్నాం..



ఇందిరమ్మ క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే అందిస్తున్న మంచి రుచికరమైన భోజనం కడుపు నిండా తింటున్నా. క్యాంటీన్‌లో మరికొన్ని తినుబండారాలను అందిస్తే బాగుంటుంది.

● వెంకటేష్, టైలర్, వెంగళరావునగర్

టిఫిన్‌తో పాటు టీ అందిస్తే బాగుంటుంది



ఉదయం 9 గంటలకు ఐదు రూపాయలకే టిఫిన్ తింటున్నా. టిఫిన్‌తో పాటు టీ కూడా అందిస్తే బాగుంటుంది. పని దొరకని రోజు కూడా ఐదు రూపాయల భోజనం సంతృప్తిగా తింటున్నా. గతంలో పని దొరకని రోజు పస్తులు ఉండేవాడిని.

● బషీర్, అడ్డా కార్మికుడు


ఇందిరమ్మ క్యాంటీన్‌లో భోజనం అందిస్తున్న నిర్వాహకులు

యూసుఫ్‌గూడ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ క్యాంటీన్‌లు పేదల కడుపు నింపుతున్నాయి. హరే కృష్ణ మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5కే భోజనం.. టిఫిన్ అందిస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సెప్టెంబర్ 30న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ బస్తీ వార్డు కార్యాలయం సమీపం, బోరబండ బస్టాప్ కమ్యూనిటీ హాల్, కార్మికనగర్ చౌరస్తా, మోతీనగర్ చౌరస్తాలో ఇందిరమ్మ క్యాంటీన్‌లను రాష్ట్ర మంత్రులు హెచ్‌కేఎం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. వీటి ద్వారా రోజూ వందలాది మందికి ఉదయం 7 నుంచి 9:30 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12 నుంచి 2.30 గంటల వరకు భోజనం అందిస్తున్నారు. రెండు వేల లీటర్లపై ఉన్న ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని అందిస్తున్నారు.



యూసుఫ్‌గూడ బస్తీలోని ఇందిరమ్మ క్యాంటీన్

గాంధీజీ జీవిత చరిత్ర నేటికీ ఆదర్శం

యూసుఫ్‌గూడ/ఎర్రగడ్డ/బేగంపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్ర నేటి యువతరానికి ఆదర్శమని రాష్ట్ర విద్యాశాఖ(సమగ్ర శిక్ష) డైరెక్టర్ పి.రాధారెడ్డి అన్నారు. వెంగళరావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఏబసీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్‌రెడ్డి, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రంగారావు, ప్రధాన కార్యదర్శి సారంగ రావు, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ వరహాలరెడ్డి, హైకోర్టు న్యాయవాది ఎం.లక్ష్మీకాంత రావు, గురునాథరావు, నాగరాజు, సిద్ధు, కుటుంబరావు, మారుతి పాల్గొన్నారు. శాంతి మార్గంలో పయనిస్తే సాధించలేనిది ఏదీ లేదన్న గాంధీ చూపిన బాటలో నేటి యువత నడవాలని నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్ అన్నారు. మోతినగర్‌లో గాంధీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లయన్ కోటిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, రంగారెడ్డి, మహ్మద్ రఫీ, గణేశ్, శ్రీను పాల్గొన్నారు.


మోతినగర్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


గాంధీ జయంతిలో పాల్గొన్న సమగ్ర శిక్ష డైరెక్టర్ రాధారెడ్డి, తదితరులు


గాంధీకి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సనత్‌నగర్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి


యూసుఫ్‌గూడ చెక్‌పోస్టులో ఇందిరమ్మ క్యాంటీన్ వద్ద భోజనం చేస్తూ ప్రజలను నాణ్యత గురించి అడిగి తెలుసుకుంటున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి

● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి


ఫోన్‌లో జలమండలి అధికారులతో మాట్లాడుతున్న దేదీప్యవిజయ్

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

వెంగళరావునగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ దేదీప్య విజయ్ జలమండలి అధికారులకు సూచించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆమె మధురానగర్ కాలనీలో పర్యటించారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. తాగునీరు సక్రమంగా రావడం లేదని, పండుగ పూట కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. దీంతో ఆమె జలమండలి జీఎం, డీజీఎం, అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ సూచించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి

బోరబండ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మహిళలపైన దాడికి పాల్పడిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.వెంకటస్వామిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీఆర్ హిల్స్ ఉమ్మడి బస్తీల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య ప్రతినిధులు ఓర్సు అడివయ్య, ఎ.అంతయ్య, జె.పి.జ్ఞానేశ్వర్, పి.సంజీవరావు, సి.కేశవులు, నాగరాజు, పి.సాయిలు, డి.శాంతికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గత నెల 30న బ్రహ్మశంకర్ నగర్‌లోని ఒక ఇంట్లో ముగ్గురు మహిళలపైన తన అనుచరులతో కలిసి దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టారని ఆరోపించారు. తీవ్రంగా గాయపడి మోతీనగర్ ప్రాంతంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలను తాము పరామర్శించినట్లు చెప్పారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన నాయకుడి విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఆలోచించాలని కోరారు.


శ్రీవారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

బంజారాహిల్స్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వర, భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. స్వామి వారికి ప్రత్యేక సుప్రభాతం ముగిసిన అనంతరం వేద పండితులు ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కోనేటికి తీసుకువచ్చి చక్రస్నానం చేశారు. ఈ జలాలను తలమీద చల్లుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసశర్మ, ధర్మకర్తల మండలి చైర్మన్ అర్జున్‌యాదవ్ భక్తులు పాల్గొన్నారు.


సమావేశంలో ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు

రేపు అలయ్ బలయ్

పద్మారావునగర్, అక్టోబరు3 (ఆంధ్రజ్యోతి): బోయగుడాలోని ముదిరాజ్ భవన్‌లో నవాడ ముత్తయ్య ముదిరాజ్ జయంతి, దసరా సమ్మేళనం, అలయ్ బలయ్, సత్యనారాయణ స్వామి వ్రతాలు, ముదిరాజ్ యువకుల వివాహ పరిచయ వేదిక వంటి కార్యక్రమాలను ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొడ్ల సదానంద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొడుగు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. శుక్రవారం బోయగూడ ముదిరాజ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలను ఆయన వెల్లడించారు. ఆదివారం నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ నాయకులు దివాకర్, శ్రీనివాస్, టి.సురేందర్, టి.శ్రీకాంత్, మన్మోహన్, రాజేంద్రప్రసాద్, శ్రీను, నరసింహులు పాల్గొన్నారు.

జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా వరలక్ష్మి

పద్మారావునగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మరోమారు డాక్టర్.మంచాల వరలక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ, తనపై ఉన్న విశ్వాసంతో మరోమారు జాగృతి ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించినందుకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వారి పక్షాన నిలిచి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.


కవితతో మంచాల వరలక్ష్మి

పార్క్ చేసిన బైక్‌లకు నిప్పు

● దుండగుల దుశ్చర్య

అడ్డగుట్ట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : పార్కు చేసిన బైక్‌లపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గడ్డమీదబస్తీలో నివాసముంటున్న దీపక్ దాస్‌కు చెందిన రెండు బైక్‌లు ఈనెల 1న రాత్రి తన ఇంటి ఎదుట పార్కు చేశాడు. గురువారం తెల్లవారుజాము మూడు గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు బస్తీలోకి ప్రవేశించి బైక్‌లపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. కొద్దిసేపటికే మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయాయి. గమనించిన బస్తీవాసులు బాధితులకు సమాచారం ఇచ్చారు. చుట్టుపక్కల చూస్తే ఎవరూ కనిపించలేదు. దీంతో తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డితో పాటు ఎస్సైలు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమాదేవి, దేవయ్య, శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకున్నారు. పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగుల్లో ఒకరు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. పాతకక్షల కారణంగానే బైక్‌లకు నిప్పంటించినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారికి సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణశ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. (సికింద్రాబాద్-ఆంధ్రజ్యోతి):

ముగిసిన వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామివారు

బౌద్ధనగర్, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): శ్రీనివాస్‌నగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 48వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. తొమ్మిదిరోజులు పాటు నిర్వహించిన వేడుకల్లో శ్రీవారి వాహనసేవలు, ప్రత్యేక పూజలు, పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీదేవి. భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరసామి ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన భక్తులు, ఆధ్యాత్మిక వేత్తలు, పలు విభాగాల అధికారులకు, సిబ్బంది ఆలయ కార్యనిర్వహణాధికారి రాజేశ్‌కుమార్, ఆలయకమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, వేణుగోపాలరావులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రతినిధులు బాలభాస్కర్, శ్రీలక్ష్మీనారాయణ, సూర్యసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా వరలక్ష్మి



కవితతో మంచాల వరలక్ష్మి

పద్మారావునగర్, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మరోమారు డాక్టర్.మంచాల వరలక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ, తనపై ఉన్న విశ్వాసంతో మరోమారు జాగృతి ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించినందుకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వారి పక్షాన నిలిచి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.



సమావేశంలో ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు

రేపు అలయ్ బలయ్

పద్మారావునగర్, అక్టోబరు3 (ఆంధ్రజ్యోతి): బోయగుడాలోని ముదిరాజ్ భవన్‌లో నవాడ ముత్తయ్య ముదిరాజ్ జయంతి, దసరా సమ్మేళనం, అలయ్ బలయ్, సత్యనారాయణ స్వామి వ్రతాలు, ముదిరాజ్ యువకుల వివాహ పరిచయ వేదిక వంటి కార్యక్రమాలను ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొడ్ల సదానంద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొడుగు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. శుక్రవారం బోయగుడా ముదిరాజ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలు తెలుపుతూ...ఆదివారం నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ నాయకులు దివాకర్, ఎం.శ్రీనివాస్, టి. సురేందర్, టి.శ్రీకాంత్, మన్మోహన్, రాజేంద్రప్రసాద్, శ్రీను, నరసింహలు పాల్గొన్నారు.

పార్క్ చేసిన బైకులకు నిప్పు

● దుండగుల దుశ్చర్య



దహనమైన బైకులు

అడ్డగుట్ట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : పార్కు చేసిన బైకులపై పెట్రోల్ పోసి దుండగులు నిప్పంటించిన ఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గడ్డమీదబస్తీలో నివాసముంటున్న దీపక్ దాస్ తనకు చెందిన రెండు బైకులు ఈనెల 8న రాత్రి తన ఇంటి ఎదుట పార్కు చేశాడు. గురువారం తెల్లవారుజాము మూడు గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు బస్తీలోకి ప్రవేశించి వాటిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. కొద్ది సేపటికే మంటలు చెలరేగి ఇవి పూర్తిగా కాలిపోయాయి. గమనించిన బస్తీవాసులు బాధితులకు సమాచారం ఇచ్చారు. చుట్టుపక్కల చూస్తే ఎవరూ కనిపించలేదు. దీంతో తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డిలతో పాటు ఎస్సైలు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమాదేవి, దేవయ్య, శ్రీనివాస్‌లు ఘటన స్థలానికి చేరుకున్నారు. పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగుల్లో ఒకరు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. పాత కక్షల కారణంగానే బైకులకు నిప్పంటించినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



శ్రీవారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

బంజారాహిల్స్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వర, భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. స్వామి వారికి ప్రత్యేక సుప్రభాతం ముగిసిన అనంతరం వేద పండితులు ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కోనేటికి తీసుకువచ్చి చక్రస్నానం చేయించారు. ఈ జలాలను తల మీద చల్లుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసశర్మ, ధర్మకర్తల మండలి ఛైర్మన్ అర్జున్‌యాదవ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది‌శైలజ తదితరులు



బీదలబస్తీ.. గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు



బీదలబస్తీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు తదితరులు

అంబరాన్నంటిన దసరా సంబరాలు

బౌద్ధనగర్, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ముగిశాయి. గురువారం బౌద్ధనగర్‌లోని కనకదుర్గ ఆలయంలో రాజరాజేశ్వరి దేవీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయచైర్మన్ కొట్ల ధరణీధర్ దంపతులకు ప్రధానార్చకులు శ్రీనివాసపంతులు ఆధ్వర్యంలో వేదపండితులు వేదాశ్వీరాచనం చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది‌శైలజ, మాజీ కార్పొరేట్ కందినారాయణ, సీనియర్ నాయకులు సుంకురాంచందర్, శైలేందర్, మిట్టపల్లి బాబురావు తదితరులు సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. లష్కర్‌జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, ప్రధానకార్యదర్శి బాలరాజ్‌యాదవ్ తదితరులు సనత్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయచైర్మన్ పరికిబండి కళాప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలను నిర్వహించారు. నాయకులు కొండల్ వేంకటేశ్వరరావు, రాచమల్ల సంగీత్, అనిల్‌కుమార్, వైవీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. బీదలబస్తీ, టీఆర్‌టీ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద చిన్నారులుచేసిన నృత్యకళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. బీదలబస్తీ రేణుకా ఎల్లమ్మ ఆలయం ఆలయకమిటీ సభ్యులు, స్థానిక బస్తీవాసులు ఆఖరిరోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రావణదహనం చేస్తున్న దృశ్యం



పహాడి హనుమాన్ ఆలయానికి భారీగా చేరుకున్న ప్రజలు

రావణుడి ప్రతిమ దహనం

అడ్డగుట్ట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): రావణుడి దహనం నిర్వహించారు. సికింద్రాబాద్ తుకారాగేట్ పహాడి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో పహాడి హనుమాన్ ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ, పాలక మండలి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి నక్కా మధు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో వేల మంది సమక్షంలో రాత్రి 10 గంటలకు రావణుడి బొమ్మకు నిప్పు పెట్టారు. ముందుగా పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్న మహిళలు దాండియా ఆడారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి మధు, ఆదం విజయ్, సుదర్శన్‌రెడ్డి, శ్రీరాములు వెంకటేష్‌గౌడ్, శివకుమార్, విజయ్ కుమార్, రమేష్ బాబు, నర్సింగ్, పహాడి అనుమాన్ ఆలయ చైర్మన్ లక్ష్మణ్ ప్రసాద్, కమిటీ ముఖ్య ప్రతినిధులు ఆదం భరత్ కుమార్, లల్లు, లలిత్, విఠల్, సంతోష్, విష్ణు, మూర్తి, విజయలక్ష్మిలతో పాటు ఈ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ సీనియర్ నాయకుడు తీగుళ్ల రామేశ్వర్‌గౌడ్, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, బీజేపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి మేకల సారంగపాణి, ఆదం, సృజన్, షిరిడీ సాయి బాబా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్, బీజేపీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్యతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమర్, వై.సత్తయ్యగౌడ్, గడ్డం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంట రాజు సాగర్‌లు పాల్గొన్నారు.

● ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలో బస్తీవాసులు వివిధ పార్టీల నాయకులు కనుల పండగగా దసరా వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూపతి హరి, బీఎస్పీ సికింద్రాబాద్ అధ్యక్షుడు నేత రమేష్, ఎమ్మార్పీఎష్ సీనియర్ నాయకుడు జోగుద శరథ్, కొండయ్యలతో పాటు బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధే లక్ష్యం



"పహాడి హనుమాన్ ఆలయాన్ని 15 ఏళ్లుగా అభివృద్ధి చేస్తున్నాం. యేటా ఆలయ ప్రాంగణంలో కనుల పండవగా దసరా, బతుకమ్మ, శ్రీరామనవమి వంటి పండగలను ఘనంగా జరుపుకొంటాం. దసరా రోజు నిర్వహించిన రావణ దహనానికి వందల మంది పాల్గొనడం ఆనందంగా ఉంది. రాజకీయాలకతీతంగా ఉత్సవాలు జరుపుకొంటున్నాం".

నక్కా మధు,
ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

చింతల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ..

తిరుమలగిరి అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): బొల్లారం రిసాల బజార్ బంగ్లా నంబర్ 16లో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, మాజీ సభ్యుడు లోకనాథ్, ప్రేమ్ కిరణ్, నవీన్, పొలం నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● విజయదశమిని పురస్కరించుకుని బొల్లారం డౌటన్ బజార్‌లో రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి నర్సింహన్ పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్, రషీద్, నరేందర్, అబ్బయ రాజు, శ్రీకాంత్ రెడ్డి, కన్న, రాజు, మురళి, తరుణ్, శ్యామ్, గాంధీ, సుమన్, కిరణ్ సైతం హాజరయ్యారు.

చిలకలగూడ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): చిలకలగుడా మైదానంలో గురువారం రాత్రి జరిగిన రావణ దహన కార్యక్రమానికి సికిందరాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావు గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ సామల హేమ, నాయకులు పాల్గొన్నారు.

మహాత్ముడి మార్గం అనుసరణీయం







రాంగోపాల్‌పేట్: నివాళులర్పిస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్, మర్రి శశిధర్‌రెడ్డి , కాంగ్రెస్ నేతలు

(రాంగోపాల్‌పేట్ - ఆంధ్రజ్యోతి): మహాత్ముడి మార్గం అనుసరణీయం అని వక్తలు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా సికింద్రాబాద్ మహాత్మాగాంధీ రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహం వద్ద మాజీ మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అతెల్లి అరుణ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింగం సతీష్, ప్రధాన కార్యదర్శి మాతంగి గణేష్, నాయకులు శ్రీహరి, నాగులు, మహేష్ యాదవ్, లక్ష్మీపతి, పబ్బా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

● ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జాతీయ విపత్తుల మాజీ ఉప సంచాలకులు, మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి, నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు సందీప్ వర్మ, నాయకులు సీకే నర్సింగ్ రావు, వి.దయానందరావు, ఎస్.వి.నరేష్, లక్ష్మీనారాయన కొలరియా, రమేష్, రవి, కిరణ్, ఆనంద్ వ్యాస్, శ్రీధర్, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

● ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ రాంగోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు దుండుగల మల్లికార్జున్ నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, నాయకులు సాదిక్, రెహ్మాన్, యాదగిరి, టంకు శ్రీనివాస్, వినుకుమార్ వినయ్, వెంకట్ లెల్ల, సంతోష్ దదిచ్, సిమిలే నోమన్, జయ్ కృష్ణ, నోమన్, రఘు ముదిరాజ్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

బౌద్ధనగర్‌లో..

బౌద్ధనగర్, అక్టోబరు3 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో గాంధీ, లాలాబహదూర్‌శాస్త్రి జయంతిని జరిపారు. చిలకలగూడలో గాంధీ విగ్రహానికి, లాలాబహదూర్‌శాస్త్రి చిత్రపటానికి అమరావతి విద్యాసంస్థ నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి, వేంకటేశ్వరరెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బౌద్ధనగర్ సంజయ్‌గాంధీనగర్‌లో గాంధీ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ కంది‌శైలజ, మాజీ కార్పొరేటర్ కందినారాయణ, నాయకులు సుంకురామచందర్, బెజ్జంకి రాజేశ్ తదితరులు పూలమాలలు వేశారు.



బౌద్ధనగర్: గాంధీ విగ్రహం, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అమరావతి విద్యాసంస్థ నిర్వాహకులు



బౌద్ధనగర్: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కంది‌శైలజ, సుంకురామచందర్ తదితరులు



సాయిబాబా దేవాలయంలో లక్షపుష్పార్చన నిర్వహించారు. సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులోని నల్లగుట్ట సాయిబాబా భక్త సమాజం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. (రాంగోపాల్‌పేట్ - ఆంధ్రజ్యోతి)

ఘనంగా జమ్మి పూజ



బోయినపల్లిలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, శ్రీగణేష్ తదితరులు

బోయినపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లిలో గల కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో దసరా వేడుకలు జరిగాయి. రావణుడి ప్రతిమను దహనం చేశారు. బోయినపల్లి యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జమ్మిపూజలు నిర్వహించారు. అర్చకులు జమ్మి చెట్టుకు వేద పండితుల మంత్రాలు మంగళ వాయిద్యాలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి, కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, యూత్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు సామల రాఘవ రెడ్డి, మోహన్ సదానంద్ రెడ్డి అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో బీజేపీ నాయకుడు బానుక మల్లికార్జున్, అంతర్జాతీయ మాస్టర్స్ క్రీడాకారుడు జాతీయ మాస్టర్స్ క్రీడల ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రభుకుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మారుతి గౌడ్, జంపన రవి, యాదగిరి, దుర్గయ్య, కరణ్ సింగ్, కమిటీ సభ్యులు బండి శ్రీనివాస్, షకీబ్, సిరాజ్, స్థానికులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

వెంగళరావునగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ దేదీప్య విజయ్ జలమండలి అధికారులకు సూచించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆమె మధురానగర్ కాలనీలో పర్యటించారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. తాగునీరు సక్రమంగా రావడం లేదని, పండుగ పూట కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. దీంతో ఆమె జలమండలి జీఎం, డీజీఎం, అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ సూచించారు. ఆమె వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



ఫోన్‌లో జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేదీప్యవిజయ్

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి

● ఎస్పీఆర్ హిల్స్ ఉమ్మడి బస్తీల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య

బోరబండ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మహిళలపైన దాడికి పాల్పడిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.వెంకటస్వామిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీఆర్ హిల్స్ ఉమ్మడి బస్తీల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య ప్రతినిధులు ఓర్సు అడివయ్య, ఎ.అంతయ్య, జె.వి.జ్ఞానేశ్వర్, పి.సంజీవరావు, సి.కేశవులు, నాగరాజు, పి.సాయిలు, డి.శాంతికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గత నెల 30న బ్రహ్మశంకర్ నగర్‌లోని ఒక ఇంట్లో ముగ్గురు మహిళలపైన తన అనుచరులతో కలిసి దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టారని ఆరోపించారు. తీవ్రంగా గాయపడి మోతీనగర్ ప్రాంతంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలను తాము పరామర్శించినట్లు చెప్పారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన నాయకుడి విషయంలో కాంగ్రెస్ పెద్దలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.